క్లుప్తంగా

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బీబీనగర్‌లోని శ్రీసాయి సంతోష్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ సైన్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఓ నారాయణరెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఈసారపు అచ్చయ్యగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

భువనగిరిటౌన్ : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నల్లమస సుమావెంకటేశ్వర్లు, రత్నాపురం శ్రీశైలం, రాజీరెడ్డి ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రాజాపేట : మండలంలోని సింగారం గ్రామంలో శుక్రవారం శ్రీకృష్ణ యాదవకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు అకుల శ్రీశైలం, అధ్యక్షుడిగా గుర్రాల రాములు, ఉపాధ్యక్షుడిగా బొల్లు ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా పుట్ట రాజు, సమాయ కార్యదర్శులుగా మ్యారబోయిన కరుణాకర్, కోశాధికారి మేడమైన శంకర్, సభ్యులుగా గుర్రాల రాజు, సింగర్ మహేష్, ఎక్కాలదేవి కృష్ణ, కోడెల సత్తయ్య, సింగర్ పోచయ్యలను ఎన్నుకున్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు



పనులను పరిశీలిస్తున్న నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ

చౌటుప్పల్ : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ లక్ష్యమని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ అన్నారు. స్థానిక బస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్‌స్టేషన్‌లో నూతనంగా మంచినీటి వసతి, సీలింగ్ ఫ్యాన్‌లు ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డలకు తల్లులు పాలు ఇచ్చేందుకోసం ప్రత్యేకంగా బేబి ఫీడింగ్ గదిని నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నర్సింహ, ఏడీసీ శ్రీనివాస్, సూపర్‌వైజర్ యాసిన్, సిబ్బంది రామచంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా వినయ్‌బాబును గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీటీఎఫ్ అభ్యర్థి వినయ్‌బాబును గెలిపించాలని కోరుతూ శుక్రవారం టీపీటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి సతీష్‌కుమార్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

బొమ్మలరామారం : ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం లభిస్తుందని ఎంపీపీ సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం అయిల్‌పామ్ సాగు మొక్కలను నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి సైదులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రజిని కుమార్,ఏఈఓ నవీన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ము ఉప్పలయ్య ఇటీవల గ్రామంలోని చెట్లకు నీరు పెడుతుండగా గాయపడ్డాడు. శుక్రవారం మండలంలోని ఫిల్డ్ అసిస్టెంట్ యూనియన్ మండల అధ్యక్షుడు కన్నెబోయిన నాగయ్య పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మేడపైన శ్రీశైలం , సైదులు, సుధీర్‌కుమార్, అంజయ్య స్వర్ణలత, విజయరాణి ,రేణుక తేజరాణి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన గాదెపాక కృష్ణవేణికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు శుక్రవారం రూ.13, 500ల ఆర్థికసాయం అందజేశారు.

కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



సంస్థాన్‌నారాయణపురం : రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, గుత్త ప్రేమ్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, దోనూరి జైపాల్‌రెడ్డి, దేవిలాల్ పాల్గొన్నారు.

కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన

గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దులు, గుంటోజు శ్రీనివాస్‌చారి, యాదిరెడ్డి, అమరేందర్, నర్సింహ, రాములు, భిక్షం, కృష్ణమూర్తి, యాదిరెడ్డి, సుదర్శనాచారి, శంకరయ్య, నర్సింహ, గాలయ్య, ముఖేష్, అంజయ్య, లింగస్వామి, వెంకటయ్య, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కన్వీనర్ పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు కొమిరెల్లి సంజీవరెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, కీసరి రాం రెడ్డి, అన్నా మేరీ, మంజుల, శివయ్య, లింగ స్వామి, నిరంజన్ రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

వలిగొండ : కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాల్ రాజు అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, చేరిక శ్రీశైలం రెడ్డి, వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కురి రాంచంద్రం, మొగిలిపాక గోపాల్, కొండే కిష్టయ్య, ఆంజనేయులు, యాదయ్య, సతిరెడ్డి, డబ్బా లింగం, కవిడే సురేష్, ముత్యాలు, భిక్షపతి పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రోడ్లపై కట్టెల పొయ్యి మీద వంటచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేక అశోక్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, నాగటి ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, ఆవనగంటి నగేష్, వనం ఉపేందర్, కల్లూరి నగేష్, యాదాసు యాదయ్య, దోమల నర్సింహ, అంజయ్య, అండాలు, హన్మంత్, రశీద్, సోములు, అపవ సురేందర్, రాపోలు ప్రభాకర్, పిట్టల శ్రీను, మునుకుంట్ల లెనిన్, బావండ్లపల్లి సత్యం, గుండాల భిక్షం పాల్గొన్నారు.



రామన్నపేట : రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతున్న ఎండీ జహంగీర్



మోత్కూరు : ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం): కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని కూరెళ్లలో శుక్రవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, తుమ్మలగూడెం యాదయ్య, మల్లయ్య, సోమయ్య, చంద్రయ్య, రమేష్, యాదమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు సూదగాని సత్యరాజయ్య, బుగ్గ నవీన్ అన్నారు. మండలంలోని శర్బనాపురం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కారె రాజు, బద్ధ ముత్తిరెడ్డి, యాదగిరి, నరేందర్, నవీన్, మల్లేష్, భాస్కర్, రఘుపతి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

మోత్కూరు : గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, కూరెళ్ల రాములు, కందుకూరి నర్సింహ, పిట్టల చంద్రయ్య, తాటి కరుణాకర్, చంద్రయ్య, లక్ష్మి, చిందం శ్రీను పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్రానికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లేష్, ఎంపీటీసీలు శ్రీనివాసరావు, ఇందిర, సర్పంచ్‌లు కొండల్, వేణు, రామకృష్ణ, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, జేజే రెడ్డి, మాధవరెడ్డి, సత్తిరెడ్డి, వెంకటయ్య, మల్లేష్, జంగయ్య, మల్లేష్, శ్రీనివాస్‌చారి ఉన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణ కేంద్రంలో సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నందీశ్వర్, బాలయ్య, నాగరాజురెడ్డి, మధుకృష్ణ, మధార్, అంజిరెడ్డి, రమణారెడ్డి, ఉన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

మోటకొండూర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొలగాని సత్యనారాయణ, గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, బోళ్ల శ్రీనివాస్, సిద్దయ్య, పాండు, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూరు : రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



చౌటుప్పల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆలేరురూరల్ : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం

రామన్నపేట : గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మాయిగూడెంలో రూ. 20లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనం, రూ. 10లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంటే బీజేపీ దేశ సంపదను అదానీ అంబానీలకు దోచి పెడుతుందని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేస్తున్న కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. అంపూర్తిగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్ జెల్లెల లక్ష్మమ్మపెంటయ్య, ఎంపీటీసీ వనం హర్షిణీచంద్రశేఖర్, ఉపసర్పంచ్ బెల్లి అంజయ్య, బీఆర్ఎస్‌పార్టీ మండలఅధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, మారెపల్లి మల్లారెడ్డి, గుర్జాల రాంరెడ్డి, అంజిరెడ్డి, వార్డుసభ్యులు మోటె పద్మ, కావ్యశ్రీ, ఐలయ్య, బెల్లి వీరస్వామి, మోటె రాధిక, రమేష్, జి.విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి శిరీష పాల్గొన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

పట్టణ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలన్నారు. అనంతరం 20వ వార్డు పరిధిలోని గాంధీనగర్‌లో గల కందకం తొలగించే పనులు, 27వ వార్డులోని జలీల్‌పుర మజీద్ వీధి నుంచి సమ్మద్ చౌరస్తా, మీనానగర్ చౌరస్తా వరకు ఓపెన్ డ్రెయినేజీని పరిశీలించారు.ఈ సందర్భంగా డ్రెయినేజీ లెవలింగ్ పనుల గురించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్ నజీమాసలావుద్దీన్, నాయకులు చౌక్ మజీద్ అధ్యక్షుడు సైద్, తురావలి, జావిద్, అతిక్, వెంకటేశం, మురళి, కృష్ణామూర్తి హరికిషన్‌గౌడ్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.



డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

యువత క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

గుండాల : యువత క్రీడల్లో రాణించాలని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్మజాల గ్రామ ఉన్నత పాఠశాలలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, సర్పంచ్ సంగి బాలకృష్ణ, ఎంపీటీసీ సంగి అలివేలు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్ దార సైదులు, మండల పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఖలీల్, నాయకులు ఎం.రామకృష్ణారెడ్డి, జి.పాండరి, జె.కొమురయ్య, బాలకొమురయ్య, యువకులు దయాకర్, నాగరాజు, రంజిత్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామానికి చెందిన గోటికే యాదయ్యకు రూ.60 వేలు, వరికుప్పల ముత్తయ్యకు రూ.24 వేల చెక్కులను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీసరి రాం రెడ్డి, ఉండాడి వెంకటేశం, కృష్ణ, యాదగిరి, నాగార్జున, అంజయ్య, సైదులు, సత్తయ్య తదిరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన బైకని శివకు రూ.34వేలు, కె.అర్జున్‌కు రూ.38వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం సర్పంచ్ దుర్గం స్వప్న నరేశ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, ఉపసర్పంచ్ దుర్గం మాధురి మశ్చేందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెమోని కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుర్గం రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గం శ్రీశైలం, దుర్గం భిక్షపతి, దుర్గం కృష్ణ, లచ్చయ్య, దాసర్ల కొండల్, దేవేందర్, శేఖర్, ఐలయ్య, శంకర్ పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి రావాలని ఆహ్వానం

మోత్కూరు : మోత్కూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 6న నిర్వహించనున్న స్వామి వారి కల్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, ప్రతినిధులు కారుపోతుల వెంకన్న, యాదయ్య, నర్సయ్య, రాజయ్య, రాజు, శ్రీనివాస్, సీతయ్య, అంజయ్య, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలి

వలిగొండ : మండలంలోని అరూర్ మధిర మత్స్యగిరిగుట్ట వద్ద గల ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మత్స్యగిరి గుట్ట వద్ద గల ప్రభుత్వ భూమిని వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల నర్సయ్య,బండారు నర్సింహారెడ్డి, ఆవుల స్వామి, పోలేపాక చెమ్మయ్య, ఆవుల చంద్రకళ, లింగయ్య, సంతోష్, మత్స్యగిరి, మధు, వెంకట్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌ను కలిసిన నాయకులు

గుండాల : మండలంలోని రామారం గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం శాసన మండలి డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను కలిశారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ భవనం, శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కనగంటి సత్తయ్య, బండారు మత్స్యగిరి, బండారు కుమార్, ఉప్పలయ్య, నర్సయ్య, శ్రీను, అంజయ్య, భిక్షం, తిరుమలయ్య తదితరులున్నారు.

గూడూరు మాధవ రెడ్డికి నివాళి

వలిగొండ : మండలంలోని ఎదుల్లగూడెం గ్రామానికి చెందిన గూడూరు మాధవరెడ్డి మృతి చెందాడు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి శుక్రవారం మాదవరెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



యాదగిరిగుట్ట రూరల్: పూజలు చేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



బొమ్మలరామారం : ప్రభుత్వ విప్ సునీతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బీజేపీ రాష్ట్రనాయకుడు, మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బాహుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన కనక దుర్గా మాత దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీపీ చీర శ్రీశైలం , సర్పంచ్ కుండె పద్మ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడె మహేందర్, కుండె క్రాంతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, ఆరె ప్రశాంత్, శ్రీనివాస్, సురేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కళ్ళెం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. మండలంలోని రామస్వామి తండాలో శుక్రవారం వీరన్న భద్రకాళి-గణపతి లక్ష్మీజీ బ్రహ్మోత్సవాలకు వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, ప్యాక్స్ చైర్మన్ బాల్ నర్సింహ,మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ రాంరెడ్డి, కట్టా శ్రీకాంత్ గౌడ్,నవీన్ గౌడ్, వీరు నాయక్, పాచ్యానాయక్, బేధ్యా నాయక్, బాలు నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బస్ షెల్టర్ ఏర్పాటు

ఆలేరురూరల్ : మండలంలోని మందనపల్లిలో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం తన తల్లిదండ్రులు జనగాం సుశీలమ్మ, నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా లక్ష రూపాయలతో బస్ షెల్టర్ నిర్మించినట్లు తెలిపారు. పేదలకు విద్య, వైద్యం కోసం, ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఆలేరు మండలంలోని సాయిగుడెం, కొలనుపాక, రాఘవాపురం, కొల్లూరు, గొలనుకొండ, రఘునాథ్‌పల్లి, పటేల్‌గుడెం, గ్రామాల్లోనూ బస్ షెల్టర్‌లు నిర్మించానని, ఇందుకోసం రూ.లక్ష చొప్పున ఖర్చు చేసినట్లు చెప్పారు. గ్రంథాలయాలు, దేవాలయాల్లో మౌలిక వసతులను కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్, కట్టెగొమ్ముల విద్యాసాగర్ రెడ్డి, విద్యాసాగర్, జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, నీలం వెంకటస్వామి, మహేందర్‌రెడ్డి, దీపిక, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆత్మకూరు(ఎం) : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి.మంజుల, సైదమ్మ వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ఉత్తటూరు అంగన్‌వాడీ కేంద్రంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో శుక్రవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పంజాల నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మోత్కూరు : మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

మోత్కూరు : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి కె.కృష్ణవేణి అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరిపల్లి యాదయ్య, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సీడీపీఓ జ్యోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు ప్రాజెక్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

మోటకొండూర్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సీడీపీఓ చంద్రకళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, లక్ష్మీ, ప్రభాకర్‌రెడ్డి, దేవావర, ధనమ్మ, శోభ, సిద్దమ్మ, అనురాధ, రాధిక, వసంత తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

ఆత్మకూరు(ఎం): మండల పరిధిలో బిక్కేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎం.జయమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక కావాల్సిన వారు అనుమతి పొంది ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకే ఇసుక రవాణా చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణ చేస్తే 8331997019, 9989795628 నంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థినులు

చౌటుప్పల్ : విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని తెలంగాణ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సరోజమ్మ అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

డ్రా పద్ధతిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు

తుర్కపల్లి : మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డ్రా తీసి ఇళ్లను కేటాయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ మాట్లాడుతూ పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ ,ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన ,ఆర్ఐ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు కేటాయించాలని రాస్తారోకో

మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ పలువురు దరఖాస్తుదారులు శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యుడు ఆకుల సతీష్ కుమార్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి :.డ్రా తీస్తున్న అధికారులు